www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## మట్టి తోలకాలు అక్రమమా.. సక్రమమా..




3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 33 | ఆదివారం | 15 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### హాలీవుడ్, బాలీవుడ్

# హైదరాబాద్‌కు రావాల్సిందే..

## - గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్



**తొలిఅడుగు,** హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కానీ, మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది. మీ అభివృద్ధికి నూటికి నూరు శాతం తోడ్పాటునం దిస్తుంది. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, అభినందించడానికి, మీకు సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నం చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సినీ ప్రముఖులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలన్న లక్ష్యంతో రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్‌ను సినీ పరిశ్రమకు కేటాయిస్తున్నామని తెలిపారు. 2లో..



### మరోసారి సిట్ విచారణకు

# ప్రభాకర్ రావు

**తొలిఅడుగు,** హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారనే కేసులో ఇప్పటికే రెండుసార్లు ఆయనను సిట్ సుదీర్ఘంగా విచారించింది. ఈ క్రమంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ నోటీసులు పంపగా.. ఈరోజు (శనివారం) జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ప్రభాకర్ రావు చేరుకున్నారు. అనంతరం సిట్ విచారణ మొదలైంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు అత్యంత కీలకంగా ఉన్నారు. ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకే పనిచేశామంటూ కిందస్థాయి సిబ్బంది ప్రణీత్ రావు, 2లో..

### విదేశీ పర్యటనకు

# ప్రధాని మోదీ



## - రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని

**తొలిఅడుగు,** న్యూఢిల్లీ : దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో 2 లో..

# కేటీఆర్‌పై కేసు నమోదు

- సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేటీఆర్‌పై ఆరోపణలు
- బీఎన్ఎస్ సెక్షన్ 353(2), 352 కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు
- సీఎం ప్రతిష్టను దెబ్బతీసి, శాంతికి భంగం కలిగించేలా వ్యాఖ్యలని ఫిర్యాదులో ఆరోపణ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు.

**తొలిఅడుగు,** ప్రధాన ప్రతినిధి : కేటీఆర్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపై సైబర్ క్రైమ్ పోలీసులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేశారు.కేటీఆర్ చేసిన వ్యాఖ్యల వీడియోలను సైబర్ క్రైమ్ పోలీసులకు అందచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల కేటీఆర్ మాట్లాడిన మాటలు అవమానకరంగా ఉన్నాయని బల్మూరి వెంకట్ ఫిర్యాదులో పేర్కొన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదులో.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సీఎం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను కూడా సైబర్ క్రైమ్ పోలీసులకు అందజేశారు. దీంతో కేటీఆర్‌పై బీఎన్ఎస్ 353(2),352 సెక్షన్ ల కింద కేస్ నమోదు చేశారు పోలీసులు.మరోవైపు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో సీఎం రేవంత్‌ను లక్ష్యంగా చేసుకుని అవమానకరమైన, పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను పోస్ట్ చేశారని బల్మూరి వెంకట్ మరో ఫిర్యాదులో ఆరోపించారు. ఈ పోస్ట్‌లలో అభ్యంతరకరమైన భాష, తప్పుదారి పట్టించే కథనాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ప్రతిష్టకు హాని కలిగించి.. శాంతికి భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతో కౌశిక్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై కౌశిక్ రెడ్డిపై ఐటీ చట్టంలోని సెక్షన్ 67, బీఎన్ఎస్ సెక్షన్లు 353(2), 352 కింద కేసు నమోదు అయింది.



### శ్రీశైలం లెఫ్ట్ ఎస్ఎల్‌బీసీ

# టీబీఎం ఇక పనికిరాదు

**తొలిఅడుగు,** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ ప్రమాదం కారణంగా ఇన్‌లెట్‌లోని టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) పూర్తిగా దెబ్బతిన్నదని, అది ఇక పనికిరాదని, ఆ శిథిలాలను బయటకు తీయడానికి కూడా సాధ్యపడదని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. సొరంగం 2లో..

### రాష్ట్రపతి చొరవతో

# బెంగాల్ వాసికి విముక్తి




**తొలిఅడుగు,** రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక డెయిరీ ఫామ్ యజమాని బెంగాల్ వాసితో బలవంతంగా పని చేయించుకుంటున్న ఘటన వెలుగు చూసింది. మాడ్గుల మండలం జయరామ్ తండా (దుబ్బ తండా) వాసి నిర్వహిస్తున్న డెయిరీ ఫామ్‌లో 2లో..

# మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు



**తొలిఅడుగు,** న్యూఢిల్లీ : అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు. పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని 2లో..

### పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని

# సీరియస్‌గా తీసుకున్నం

## - బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం కీలకంగా మారనుంది



**తొలిఅడుగు,** న్యూఢిల్లీ : అహ్మదాబాద్‌లో ఈ నెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్న 242 మందిలో 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు. ఇక విమానం మెడికల్ కాలేజ్ హాస్టల్‌లోకి దూసుకెళ్లడంతో 33 మంది మెడికోలు కూడా ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ విమాన ప్రమాదంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ 2 లో..



### మణిపూర్‌లో భారీగా ఆయుధాలు

# బుల్లెట్లు స్వాధీనం

**తొలిఅడుగు,** ఇంటర్నెట్ డెస్క్: మణిపూర్‌లో అల్లరిమూకలపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. మణిపూర్ పోలీసులు, అసోం రైఫిల్స్, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్ జాయింట్ ఆపరేషన్‌లో భారీగా ఆయుధాలు 2లో..

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

మొదటిపేజీ తరువాయి

అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు. విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

## మణిపూర్‌లో భారీగా
# ఆయుధాలు బుల్లెట్లు స్వాధీనం

మొదటిపేజీ తరువాయి



స్వాధీనం చేసుకున్నారు. ఐదు జిల్లాల్లో సోదాలు చేసిన భద్రతా బలగాలు 328 అధునాతన ఆయుధాలను సీజ్ చేశాయి. 151 రైఫిళ్లు, 65 ఇన్సాస్ రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు. 9,300 రౌండ్ల బుల్లెట్లతోపాటు.. భారీగా పేలుడు పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు .. మణిపూర్‌లోని ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, బిష్ణుపూర్, కాక్చింగ్, తౌబాల్ అనే ఐదు లోయ జిల్లాల శివార్లలో జూన్ 13-14 మధ్య రాత్రి నిఘా వర్గాల నేతృత్వంలో దాడులు నిర్వహించినట్లు మణిపూర్ పోలీసులు తెలిపారు. "ఉమ్మడి బృందాలు పేలుడు పదార్థాలు, ఇతర ఆయుధాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాయి. 151 రైఫిల్, 65 ఇన్సాస్ రైఫిల్స్, ఇతర రకాల 73 రైఫిల్స్, 5 కార్బైన్ గన్, 2 -5 గన్, భారీగా బుల్లెట్ నిల్వలను స్వాధీనం చేసుకున్నాయి" అని మణిపూర్ పోలీసు లారి డోర్జీ లాటూ తెలిపారు. మొత్తం తుపాకులు, రైఫిళ్లు 328 స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. మణిపూర్‌లో శాంతిభద్రతలు కాపాడడానికి ప్రజలకు సహకరించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు. అరాచకశక్తులపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు ఏడీజీపీ డార్జీ. ఎట్టి పరిస్థితుల్లో కూడా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతామని వెల్లడించారు. సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి అందరూ సహకరించాలని.. మణిపూర్ పోలీసులు, భద్రతా దళాలు కోరాయి.

## శ్రీశైలం లెఫ్ట్
# ఎస్ఎల్‌బీసీ టీబీఎం ఇక పనికిరాదు



మొదటిపేజీ తరువాయి

సాధ్యపడదు అత్యాధునిక టెక్నాలజీతో పక్క నుంచి మరో సొరంగం తవ్వుతాం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ ప్రమాదం కారణంగా ఇన్‌లెట్‌లోని టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) పూర్తిగా దెబ్బతిన్నదని, అది ఇక పనికిరాదని, ఆ శిథిలాలను బయటకు తీయడానికి కూడా సాధ్యపడదని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. అత్యాధునిక టెక్నాలజీతో పక్కనుంచి మరో సొరంగ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల్‌శక్తి, రక్షణ శాఖ మంత్రులతోపాటు సీడబ్ల్యూసీ చైర్మన్, ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్‌ను మంత్రి ఉత్తమ్ బుధవారం కలిశారు. అనంతరం అక్కడి మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను వెల్లడించారు.

## రాష్ట్రపతి చొరవతో
# బెంగాల్ వాసికి విముక్తి

మొదటిపేజీ తరువాయి

నాలుగేళ్లుగా పశ్చిమ బెంగాల్ వాసి కోప్నా ముర్ము పనిచేస్తున్నాడు. అతడికి సంజయ్ నాయక్ భోజనంతోపాటు వసతి కల్పించాడు. కొంతకాలంగా అతడు కనిపించడం లేదని, హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిసిందని ముర్ము కుటుంబ సభ్యులు రాష్ట్రపతి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించాలన్న రాష్ట్రపతి కార్యాలయం ఆదేశాల మేర కు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి విచారించగా సదరు వ్యక్తి.. మాడ్గుల సమీపంలో పనిచేస్తున్న ట్లు తేలింది. కలెక్టర్ ఆదేశాలతో అక్కడికి వెళ్లిన కార్మిక, రెవెన్యూ శాఖల, పోలీసు అధికారులు కోప్నా ముర్ము ను మాడ్గుల పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి ఆయన వీడి యో స్టేట్‌మెంట్ రికార్డు చేసి, వివరాలు సేకరించారు. తానెవ్వరికి ఫిర్యాదు చేయలేదని, తనకు రావాల్సిన రూ.5,000 ఇస్తే, సొంతూరికి వెళ్లిపోతానని అధికారుల విచారణలో ముర్ము చెప్పాడు. అధికారుల ఆదేశాల మేరకు ముర్ముకు సంజయ్ నాయక్ రూ.5,000 ఇచ్చి, రైలులో సొంతూరు పంపేందుకు ఏర్పాట్లు చేశాడని మాడ్గుల ఎమ్మార్వో వినయ్ సాగర్, సీఐ వేణుగోపాల్ తెలిపారు. శనివారం రాత్రి ముర్ము సికింద్రాబాద్ నుంచి సొంతూరుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

# పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నం

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. నాకు బాధితుల బాధ తెలుసు. నా తండ్రి గతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. వీలైనంత సహాయక చర్యలు గుజరాత్ ప్రభుత్వం వెంటనే చేపట్టింది' అని తెలిపారు. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ వేసినట్లు తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు.

ఈ కమిటీ మూడు నెలల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇస్తుందన్నారు. భద్రతా ప్రమాణాలు పెంచేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రమాదం తెలిసిన వెంటనే బోయింగ్ 787 సిరీస్‌కు చెందిన విమానాలను పరిశీలించాల్సిందిగా డీజీసీఏకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. బోయింగ్ విమానాలు దేశంలో 34 ఉన్నాయని.. ఇప్పటికే 8 విమానాలను



ఇన్స్పెక్షన్ చేసినట్లు చెప్పారు. డీఎన్ఏ టెస్టులు కూడా జరుగుతున్నాయన్నారు. 24 గంటల్లోనే ప్రధాని మోదీ ప్రమాద స్థలాన్ని పరిశీలించారన్నారు. హై లెవెల్ కమిటీతో సోమవారం (జూన్ 16) భేటీ అవనున్నట్లు తెలిపారు. గడిచిన 48 గంటల నుంచి ప్రజలకు అన్ని విషయాలు తెలియజేస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది. పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు. ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ-7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ-7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)-ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్-క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి

రాధాకిషన్ రావు, తిరుపతి రావు, భుజంగరావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేశారు. గతంలో అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ప్రభాకర్ రావును విచారించగా.. ఆయన పోలీసులకు సహకరించని పరిస్థితి. పోలీసులు అడుగుతున్న ప్రశ్నలకు దాటవేసే ధోరణిలో వ్యవహరించినట్లు సమాచారం. గతంలో జరిగిన అంశాలు తనకు గుర్తు లేదంటూ విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు విచారించిన నిందితుల స్టేట్‌మెంట్‌ను ముందు ఉంచి ప్రభాకర్‌రావును విచారిస్తున్నారు సిట్ అధికారులు. సాధారణ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఆ తరువాత నాలుగు గంటల వ్యవధిలోనే ఎస్ఐబీ కార్యాలయంలోని హార్డ్ డిస్క్‌లు మాయం అయ్యాయి. ప్రణీత్ రావు వీటన్నింటినీ కూడా ధ్వంసం చేసి మూసీలో పడేశారు. ఎవరి ఆదేశాల మేరకు ధ్వంసం చేశారని గతంలో ప్రణీత్ రావును విచారించగా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ఇదంతా చేశానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే తాను ఎవరికీ ఆదేశాలు ఇవ్వలేదని ప్రభాకర్ రావు చెప్పుకొస్తున్నారు. ఆదేశాలు ఇస్తే అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలంటూ పోలీసులకే ఎదురు ప్రశ్నలు వేస్తున్న పరిస్థితి. అంతేకాకుండా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక ప్రశ్నలు సంధించగా.. ఆయన మౌనం వహించినట్లు సమాచారం. ఈ క్రమంలో సిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ




కేసులో నలుగురు నిందితులను ఒకచోట చేర్చి విచారించి ప్రభాకర్ రావు నుంచి సమాధానాలు రాబట్టాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ప్రభాకర్ రావుతో పాటు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతిరావులను కూడా విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# మట్టి తోలకాలు అక్రమమా.. సక్రమమా..

- పిసా గ్రామసభ అనుమతి తీసుకున్నారా???
- ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయని చెబుతున్న అధికార పార్టీ కాంట్రాక్టర్
- మాకు ఎటువంటి సమాచారం లేదంటున్న మణుగూరు ఎమ్మార్వో, ఎంపీడీవో
- చెరువు మాది కాబట్టి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదంటున్న ఇరిగేషన్ ఏఈ
- షెడ్యూల్ ప్రాంత చట్టాలు తెలియకుండానే విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులపై మండిపడుతున్న సోడే రవికుమార్ దొర




తొలిఅడుగు, మణుగూరు, జూన్ 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం రెవెన్యూ ప్రాంతంలోని ఇప్పల సింగారం పంచాయతీలో గల చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని గమనించిన పంచాయతీ పిసా వైస్ ప్రెసిడెంట్ సోడే రవికుమార్ దొర వెళ్ళి మట్టి తోలకాలను ఎవరి అనుమతితో జరుపుతున్నారని అడగగా అధికార పార్టీ కాంట్రాక్టర్ ప్రభుత్వ నుండి చెరువు పూడిక తీయుటకు నిధులు మంజూరు అయ్యాయని, ఆ కాంట్రాక్టర్ నా పేరు మీదే ఉందని ఇక ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం నాకు లేదని ఆ కాంట్రాక్టు చరవాణి ద్వారా తెలియజేయగా,చెరువు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కింద కు వస్తుందని ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని ఇరిగేషన్ ఏఈ సక్రు చెబుతున్నారు. దీన్ని బట్టి షెడ్యూల్ ప్రాంతంలో పనిచేసే ప్రభుత్వ అధికారులకు షెడ్యూల్ ప్రాంత చట్టాలపై ఏమాత్రం అవగాహన ఉందో తెలుసుకోవచ్చు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక చెరువు పూడిక కు తీసిన మట్టిని చెరువు కట్ట బలోపేతం చేయుటకు కట్టమీద పోయాల్సి ఉండగా, మణుగూరు పరిసర ప్రాంతంలో ఎదెచ్చగా మట్టిని తరలించి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. చెరువు పూడికకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి, సదరు అధికార పార్టీ కాంట్రాక్టర్ కు ఏ విధంగా కాంటాక్ట్ అప్పగించారని ఇరిగేషన్ ఏ ఈ ని ప్రశ్నించగా ఎటువంటి సమాధానం రాకపోవడం విడ్డూరం. ఇకనైనా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ చట్టాలపై అవగాహన తో పని చేస్తూ ఏజెన్సీ చట్టాలను కాపాడాలని సోడే రవికుమార్ దొర వాపోయారు.

# పిడుగు పడి మణుగూరులోని రేగులగండి వాసి మృతి



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రేగులగండి వాసి పిడుగు పడి మృతి చెందాడు. మృతుడు సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు కుంజా జగన్ (40). ఐ ఎఫ్ టి యు నాయకుల సంతాపం వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. శనివారం సాయంత్రం రేవుల గండి సమీపంలో పిడుగు పడి చనిపోయిన సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు రేగుల గండి నివాసి మూలవాసి కుంజా జగన్ (40) మృతి పట్ల ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూనవరం అడ్డాలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న జగన్ శనివారం నాడు విధులు ముగించుకుని తన వ్యవసాయ భూమిలోకి వెళ్తున్న సమయంలో సాయంత్రం సమయంలో పిడుగు పడి చనిపోవడం అత్యంత బాధాకర సంఘటనగా వారు అభివర్ణించారు. ఆయనకు భార్య నలుగురు పిల్లలు ఉన్నారని జగన్ మృతితో వాళ్ళందరూ దిక్కులేని వారయ్యారని విచారం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జగన్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్లా రమేష్, బత్తుల లక్ష్మణ్ , రాంబాబు వెంకన్న, ఆదిలక్ష్మి, రుక్మిణి, అనసూర్య, వెంకటలక్ష్మి ,కంది లక్ష్మి ,కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ వందన గ్రాండ్ ప్రారంభోత్సవంలో టి జె యు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



తొలిఅడుగు, జనగామ, జూన్ 14 : భువనగిరి టౌన్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన లిహెూటల్ వందన గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ అశోక్ మరియు జర్నలిస్టులు సత్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో ముగిసిన జాతీయ లోక్ అదాలత్

- 656 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు.... 11లక్షల 78 వేల 500 జరిమానా వసూలు
- 259 క్రిమినల్ కేసులు....2 సివిల్ తగాదాలు... 2 బ్యాంకు కేసుల పరిష్కారం
- క్రిమినల్ కేసులకు సంబంధించి 5 లక్షల 98 వేల రూపాయల జరిమానాలు వసూళ్లు
- లోక్ అదాలకు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిన మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి ఆంజనేయులు
- లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 14 : జాతీయ లోక్ అదాలత్ ఆదేశాలను అనుసరించి సోమవారం నుండి ఈరోజు శనివారం వరకు షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి ఆంజనేయులు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. రాజీ మార్గమే రాజమార్గం లక్ష్యంగా సాగిన ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ప్రత్యేక కోర్ట్ కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేక కోర్టు జడ్జిగా రవీంద్ర సింగ్ ను నియమించగా ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పిట్టి కేసులు, మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానుల కేసులు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి కేసులు పరిష్కరించారు. ఈ కేసులకు సంబంధించి 11 లక్షల 78 వేల 500 రూపాయల జరిమానాలు విధించారు. కక్షిదారులకు త్వరగా న్యాయం చేకూర్చే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన లోక్ అదాలత్ ను వినియోగించుకుని రెండు సివిల్ తగాదాలు, రెండు బ్యాంకు తగాదా సెటిల్మెంట్లు, 259 క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి. జాతీయ లోక్ అదాలత్ ఆదేశాల ప్రకారం షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో నిర్వహించబడిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైనందుకు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి ఆంజనేయులు, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి పోలీసులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పట్టణ న్యాయవాదులు, నియోజకవర్గం లోని ఆరు మండలాల పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు





తొలిఅడుగు, జూన్ 14 కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ (హన్మస్ పల్లి ):మండల పరిధిలో అనుమాస్ పల్లి గ్రామంలో ప్రతి శనివారం హనుమాన్ దేవాలయాలో ప్రత్యక పూజలు నిర్వహిస్తున్నారు. ఆ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రేద్ధాలతో పూజలు నిర్వహించారు.

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటించేందుకు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని హనుమాస్ పల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రతి నెల రెండో శనివారం ఆంజనేయ స్వామి వ్రతం నిర్వహిస్తారు. ఈ శనివారం సంతోష దేవనాయక్ దంపతులు ప్రత్యేక వ్రతం నిర్వహించారు. ఈ పూజకు లంబాడ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని వ్రతం నిర్వహించిన సంతోష దేవా నాయక్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు మహేష్ యాదవ్ శ్రీను నాయక్ నిరంజన్ గౌడ్ రాజు యాదయ్య మల్లయ్య మహేష్ శేఖర్ జాన్య నాయక్ శేఖర్ శివ శ్రీనివాస్ గౌడ్ జీడీఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని వీవర్స్ కాలనీలో మార్కండేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

తొలిఅడుగు, జనగామ, జూన్ 14 : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు యెనగందుల కృష్ణ ఆధ్వర్యంలో మరియు గుర్రం నాగరాజు అంకం తిరుమలేశు కొండ మల్లికార్జున కొందారపు గణేష్ కోణం రామలింగేశ్వర్ నల్ల హనుమంతు వీవర్స్ కాలనీలో శ్రీ బాల భక్త ఆంజనేయ స్వామి సహిత శ్రీ భక్త మార్కండేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వర్తించడం జరిగినది ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని వేడుకున్నారు.





## రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కుట్రలకు తెర లేపుతుంది



తొలిఅడుగు, జనగాం, జూన్ 14 : కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతన్ననికి పోయిన యాసంగి మరియు వానాకాలం రైతు బందును ఎగ్గొట్టారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల ఎగవేతలలో , ఇచ్చిన హామీల ఎగవేతలలో అబద్ధపు అసత్యపు ప్రచారాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముందు వరుసలో ఉంటారన్నారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రైతు భరోసా ఏస్తామని చెప్పి మరోసారి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థలు సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు కేటీఆర్ కి నోటీసులు పంపి విచారణ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ కి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తెర లేపిందన్నారు. కెసిఆర్ హరీష్ రావులకు కూడా కమిషన్ నోటీసుల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఇచ్చిన హామీలను విఫలమై పూటొక మాటతో నోటీసుల పేర్లతో కాలయాపన చేస్తూ రేవంత్ రెడ్డి రాజకీయ లబ్ధి పొందుతూ కాలయాపన చేస్తున్నారు. పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రోజుకో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. దానిలో భాగంగానే రాజకీయ కక్షతోనే కేటీఆర్ కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దిగజారు రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలు కారు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ప్రజల దృష్టి మరలచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీల అమలుకై అడుగున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని చీల్చి చెందాడుతున్న హరీష్ రావు మరి కేటీఆర్ ను చూస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి వెన్నుల వణుకు పుడుతుందని తెలిపారు. ఫార్ములా ఈ రేస్ తో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పెంచిన కేటీఆర్ హైదరాబాదును ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా మార్చిన గతంలోని కెసిఆర్ ప్రభుత్వం అందాల పోటీలను నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పరువును దేశ ప్రతిష్టను మంట కల్పారని మండిపడ్డారు. కేటీఆర్ ను హరీష్ రావును రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక నోటీసులు ఇస్తూ రాజకీయ లబ్ధి పొందుతూ పాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు ఓటుకు నోటుకు దొంగ ఎవరు తెలంగాణ రాష్ట్ర సమాజానికి తెలుసు అన్నారు ఓటుకు నోటు కేసులో శుక్రవారం ఉండగా ప్రస్తుత ముఖ్యమంత్రి గైర్హాజరయ్యారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు అంతే కాకుండా రైతుబంధును కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక రైతులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు .స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతు భరోసాను పూర్తిస్థాయిలో వేస్తామని చెప్పడం హాస్యస్పదంగా ఉందని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికలలో మరోసారి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు రైతు భరోసా కేటీఆర్ కు నోటీసులు లాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బొంద పెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్ని రాజమౌళి పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి బిఆర్ఎస్ నాయకులు అహ్మద్ స్వామి చారి తదితరులున్నారు.

## ఘనంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు

- సామూహిక వాసవి పారాయణం, కుంకుమార్చన
- గోమాతకు ప్రత్యేక పూజలు





తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 14 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయం 37 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు, ముందుగా సుప్రభాత సేవ అమ్మవారికి పంచామృత అభిషేకాలు గోమాతకు పూజలు అనంతరం అమ్మవారికి 54 లీటర్ల పాలతో అభిషేకం అనంతరం సామూహిక వాసవి పారాయణం కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదమంద చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్,పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం గజ్వేల్ పట్టణంలో నిర్మించి 37 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మ కరుణాకటాక్షాలు ఉంటాయని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శంకర్ పంతులు,ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, ఎర్రం శ్రీనివాస్, భద్రయ్య, నేతి శ్రీనివాస్, ఎన్ సీ సంతోష్, ఉప్పల కృష్ణమూర్తి, గంగిశెట్టి వెంకటేశం,మరియాల శ్రీనివాస్ గంగా రమేష్, సిరిపురం సత్యనారాయణ, సిద్ది నవీన్,కైలాస ప్రశాంత్ ఉమేష్,శ్రీహరి, ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్, వాసవి క్లబ్,సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తలంబ్రాలు రామకోటి కార్యాలయంలో తీసుకోగలరు



- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ జరుగుతుంది
- సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

తొలిఅడుగు, గజ్వేల్, జనగాం 14 : భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాన తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి జరుగుతుందన్నారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోటితో వడ్లను ఒలిచి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించి రామభక్తిని చాటుకున్నారని పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామన్నారు. తలంబ్రాలు అందని వారు ఎవరైనా ఉంటే గజ్వేల్ లోని రామకోటి కార్యాలయంలో తీసుకోవాలని కోరారు.

## మోడీ సుపరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రొఫెషనల్ ,ఎగ్జిబిషన్ ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది





తొలిఅడుగు, జనగామ, జూన్ 14 : బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో మోడీ సుపరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రొఫెషనల్ ,ఎగ్జిబిషన్%ు% ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితరేషన్ ఇవ్వడం,దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్ల పైచిలుకు ఇళ్లను నిర్మించడం, యువత కోసం ముద్ర లోన్లు ఇవ్వడం, మౌలిక సదుపాయాలు నిర్మాణం రికార్డు స్థాయిలో జాతీయ రహదారులను నిర్మించడం, నారీ శక్తి వందన్ అదినియం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం, దేశవ్యాప్తంగా కోట్ల మరుగుదొడ్లను నిర్మించడం, ఉజ్వల స్కీం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం లాంటి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న నరేంద్ర మోడీ ని కొనియాడారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపి కార్యకర్తలు అత్యధిక స్థానాలు గెలవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి , కేవీఎల్ఎన్ రెడ్డి ,ఉడుగుల రమేష్ ,జిల్లా సంరచా ఇన్చార్జ్ నందా రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి , శివరాజ్ యాదవ్ ,బిజెపి సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి , డాక్టర్ కల్నల్ బిక్షపతి , బోనగిరి పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ , బూరుగు సురేష్ గౌడ్ ,దొంగరి మహేందర్, రంగు రాములు, పెద్దోజు జగదీష్ ,కార్యక్రమ కన్వీనర్ భాగాల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మౌలిక వసతులతో ప్రగతికి బాటలు

దేశ ప్రగతి మౌలిక సదుపాయాల వృద్ధిపై ఆధారపడి ఉంటుంది. పౌరులకు అవసరమైన సేవలు అందించడం వీటితో సాధ్యపడుతుంది. మౌలిక సదుపాయాల కల్పన ఒక్క రోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలతో ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఇతర దేశాలపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధితో దేశీయంగా సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ, అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. మన దేశం అంతర్జాతీయ అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందడంలో ఈ వసతులదే కీలక భూమిక. దీనిని గుర్తించిన నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దార్శనిక దృక్పథంతో పనిచేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతను కల్పించింది. వీటి కల్పనలో స్థిరమైన వృద్ధిని కొనసాగించడం, జాప్యాన్ని నివారిస్తూ సకాలంలో ప్రాజెక్టులను పూర్తిచేయడం మరొక కీలక అంశం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ పనిచేస్తేనే నిర్ధారిత లక్ష్యాలను చేరుకోగలం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను పట్టణాలతో అనుసంధానించే ప్రక్రియలో భాగంగా గ్రామీణ రహదారుల నిర్మాణం గత 11 సంవత్సరాలలో వేగం పుంజుకోవడం శుభపరిణామం. దేశంలో దాదాపుగా 99 శాతం గ్రామాలను అనుసంధానించే కార్యక్రమం పూర్తిచేశారు. రైల్వే లైన్ల డబ్లింగ్, రైలు మార్గాల విద్యుదీకరణ, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తొలిసారిగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్వదేశీ సెమీ, హై స్పీడ్ రైళ్లు పరుగులు తీయడం నిర్ధారిత లక్ష్యాన్ని చేరుకోవడానికి నిదర్శనం. అందుబాటు వ్యయంతో ప్రజలకు విమాన ప్రయాణ స్వప్నాన్ని సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేసింది. గత దశాబ్ద కాలంలో 85 విమానాశ్రాయాల నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటితో పాటు 73 విమానాశ్రయాలు, 13 హెలిపోర్టులు, 2 జల విమానాశ్రయాలను ఉడాన్ పథకంతో అనుసంధానించారు. పెద్ద నగరాలకు పరిమితమైన మెట్రో రైలు సౌకర్యాన్ని గత పదేళ్లలో 23 నగరాలకు చేరువ చేశారు. రవాణా వ్యయాన్ని తగిస్తూ అంతర్జాతీయ వాణిజ్యానికి చేయూతనిస్తూ అంకుర సంస్థలు, వ్యాపారులు, రైతులకు నూతన అవకాశాలను చేరువ చేయడానికి కృషి చేస్తున్నారు. పీఎం గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక(ఎన్ఎంపీ)లో భాగంగా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమగ్ర, సమీకృత ప్రణాళిక రూపొందించే దిశగా ఒక ప్రగతిశీల విధానంగా దీనిని తీర్చిదిద్దారు. 2014 నుంచి 2024 మధ్య రోడ్డు రవాణా, జాతీయ రహదారుల బడ్జెట్ 570 శాతం పెరిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో 400 వందే భారత్ రైళ్ల తయారీ లక్ష్యంలో భాగంగా ప్రస్తుతం 136 రైళ్లు ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. అలాగే రోజువారీ జాతీయ రహదారుల సగటు నిర్మాణ వేగం 2025లో 34 కిలోమీటర్లకు చేరింది. రైలు ప్రయాణ మరణాల తగ్గింపు లక్ష్యంగా 2024 నుంచి రైల్వే బడ్జెట్‌ను 9 రెట్లు పెంచారు. 2014లో 248 కిలోమీటర్లకు పరిమితమైన మెట్రో సౌకర్యాన్ని 2025 నాటికి 1013 కిలోమీటర్లకు కేంద్ర ప్రభుత్వం విస్తరించింది. గడచిన ఐదేళ్లలో 3600 కిలోమీటర్ల మేర హై స్పీడ్ కారిడార్లను నిర్మించారు. అమృత్, అమృత్ 2.0 పథకాలలో భాగంగా 6,933 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను పూర్తిచేశారు. 2014 నుంచి గ్రామీణ ప్రాంతాలలో 3.96 లక్షల కిలోమీటర్ల రహదారులను నిర్మించారు. జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. 2020%-%21లో రోజువారి సగటున 37 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేస్తూ సరికొత్త రికార్డు లిఖించారు. ఢిల్లీ%-%వడోదర ఎక్స్‌ప్రెస్ వేలో 2.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల కాంక్రీట్ పేవ్‌మెంట్‌ని కేవలం 24 గంటల్లో పూర్తిచేశారు. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవల ప్రారంభించారు. పదివేల అడుగుల ఎత్తున ప్రపంచంలోనే అత్యంత పొడవైన హైవే సొరంగం అటల్ టన్నెల్ నిర్మాణం దేశానికే గర్వకారణం. సుదర్శన్ సేతు నిర్మాణం, ముంబాయిలో నిర్మించిన అటల్ సేతు, నూతన పంబన్ వంతెన వంటివి మౌలిక వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనాలు. దశాబ్దాలుగా పూర్తికాని యూపీలోని సరయూ నహర్ ఇరిగేషన్ కెనాల్, బీహార్‌లోని కోసీ రైల్ మహాసేతు, కేరళలో కొల్లాం బైపాస్ ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నదిపై బోగీబీల్ రైలు%-%రోడ్డు వంతెన, ఢిల్లీ చుట్టూ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే వంటివి పూర్తిచేశారు. మౌలిక వసతుల కల్పన, అనుసంధానంలో జరిగిన వృద్ధి వల్ల దేశీయంగా, అంతర్జాతీయంగా వ్యాపార, వాణిజ్య రంగాలు బలోపేతమవుతాయి. తద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల ఆర్థిక పురోభివృద్ధి మరింత మెరుగవుతుంది. భవిష్యత్ భారతావనికి అవసరమైన మౌలిక వసతుల కల్పన దశాబ్దకాలంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో...

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దాం

- ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దాం
- డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ కు ఘన స్వాగతం



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 14 : ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్వ వైభవం తేద్దామని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు ఇన్చార్జి మంత్రిగా వివేక్ తొలిసారి గజ్వేల్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా రిమ్మనగూడ శివారులో డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డిలను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చారిత్రాత్మక పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ శ్రేణులు, నాయకులు సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దామని, అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో బలంగా ఉన్న ఆ పార్టీలను ఎదుర్కొనేందుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూభారతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద వర్గాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డుల మంజూరి, ఖాళీ పోస్టుల భర్తీ తదితర అమలుతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని, వారికి స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో పర్యటించి పార్టీ శ్రేణుల కష్టసుఖాలను తెలుసుకోవడంతో పాటు కాంగ్రెస్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్, కొండపాక, వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, సయ్యద్ సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, లింగారావు, కనకయ్య గౌడ్, నేతలు సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గణేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, జంగం రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్ అద్వర్యంలో

నేడు
ప్రపంచ రక్తదాతల
దినోత్సవం సందర్భంగా
జనగామ జిల్లా ఆస్పత్రిలో
రక్తదానం కార్యక్రమం



తొలిఅడుగు, జనగామ, జూన్ 14 : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా ఆస్పత్రిలో ఎండి జావీద్ ,ఎండి ఆసిఫ్,ములకలపల్లి, వికాస్,ఎండి. అషరఫ్, మిదపాక రాజు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్త నిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు అత్యవసర సమయాలలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు ప్రజలకు పిలుపునిచ్చారు ఆపరేషన్ నిమిత్తం యాక్సిడెంట్ తదితర కారణాలతో వచ్చిన వారికి రక్తం దొరకడం లేదు వరంగల్ హైదరాబాద్ మహానగరాలకు వెళ్లడం జరుగుతుంది కాబట్టి విలువైనప్రాణాలు గాల్లో పోతున్నాయి ప్రజలు యువత దూరదృష్టం ఆలోచించి జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తప్రధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల వినోద్ ఎండి . జుబేర్ , బండ్ల నవీన్, హాస్పటల్ సిబ్బంది టి. రాజేష్, శ్రీరాములు.ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# వేలూరులో బీజేపీ రచ్చబండ కార్యక్రమం



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 14 : నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల ప్రధాని పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంకల్పంతో సహకార కార్యక్రమాలలో భాగంగా మెదక్ పార్లిమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు మరియు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ గారి ఆదేశానుసారం నేడు వర్గల్ మండలంలోని వేలూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా దేశం ఎంతో అభివృద్ధి చెందింది అని ప్రపంచ దేశాలలో భారత దేశం ఎంతో ప్రఖ్యాతినీ సంపదించిందని అన్నారు. అంతర్గతంగా సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో ప్రతీ గ్రామంలో నిరుపేదలకు వరకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఆయన అహర్నిశలు కష్టపడుతున్నారు అని చెప్పుకొచ్చారు. అటువంటి గొప్ప నాయకుడికీ ప్రజలు మద్దతుగా నిలవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాలు గౌడ్, రాజు యాదవ్ మరియు రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, %ాదీజ% మోర్చ మాజీ అధ్యక్షులు ఉప్పరి షేకర్, రేణుదాస్, శ్రీకాంత్, పవన్, మధు, మహమ్మద్, తోట ప్రభాకర్ ,మహేష్, రవి, గాలయ్య, భాను, నర్సంలు, సత్తయ్య, యాదగిరి మరియు కుమార్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# రాజీయే రాజమార్గము

## జాతీయ లోక్ అదాలత్ లో 939 కేసులు పరిష్కారం

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 14 : మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి గౌడ్ గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 939 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి గౌడ్ తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచు కుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజన కరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ రోజు ప్రత్యేకంగా పది సంవత్సరాల సివిల్ కేసు మ్యాటర్ ఈ లోక్ అదాలత్ పరిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సింలు, సీ ఐ సైదా,పబ్లిక్ ప్రసిక్యూటర్ శంకర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బంది వివిద బ్యాంక సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.




## యువత స్వయంకృషితో ఎదగాలి



తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 14 : కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ (సాలర్ పూర్):కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామంలో స్వయం కృషి తో ముందుకు వెళ్ళాలి అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. శనివారం మండలంలోని సలార్పూర్ గ్రామంలో మౌనిక మహేష్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మణికంఠ డిజిటల్ ఫోటో స్టూడియోను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు ఎంపీటీసీ ప్రియ రమేష్ మాజీ డైరెక్టర్ లాక్ అలీ మాజీ వార్డు సభ్యులు బాబా శంకర్ జగన్ నాయకులు అంజద్ నరేష్ హైదర్ జంగయ్య రమేష్ గోపాల్ కుమార్ లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : గాలి అనిల్ కుమార్

### -సీఎం రేవంత్ రెడ్డికి సన్మానం

తొలిఅడుగు, పటాన్ చెరు : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం జూబ్లిహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి పూల బొకె అందజేసి శాలువాతో సత్కరించారు. తనకు పీసీసీలో అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీ ఉపాధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినట్లు వివరించారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.



## నిత్యావసర సరుకులు అందజేత

తొలి అడుగు, హఫీజ్ పేట్ : అపార్ట్మెంట్లలో వాచ్ మెన్ లుగా పని చేస్తూ సెల్లార్లలో నివాసం ఉండే వాచ్ మెన్ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు వాలా హరీష్ రావు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని రామ కృష్ణానగర్ లో గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల అపార్ట్మెంట్ సెల్లార్లలోకి నీళ్లు చేరి వాచ్ మెన్ లకు సంబందించిన వస్తువులు కొట్టుకుపోయాయి. కాగా విషయం తెలుసుకున్న వాలా హరీష్ రావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. భారీ వర్షాల వల్ల పూర్తి గా వస్తువులు దెబ్బతిన్న విషయం తెలిసిందన్నారు. అందుకే సంబంధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అనేక మంది సామాన్య, కూలీ పనుల మీద ఆదారపడే వారు చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా లోతట్టు ప్రాంతాలతో పాటు వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని వాలా హరీష్ రావు ప్రభుత్వానికి సూచించారు.



## గుడ్లను ఉడకబెట్టేటప్పుడు పగిలిపోకుండా ఉండాలంటే..!



తొలిఅడుగు, సాధారణంగా చాలా సందర్భాలలో గుడ్లు ఉడకబెడుతున్నప్పుడు అవి పగిలిపోతుంటాయి..అలా పగిలినప్పుడు గుడ్డు వృధా అయిపోతుంది. సరిగ్గా ఉడకదు. అలా కాకుండా ఉండాలంటే.. గుడ్లని ఉడకబెట్టేటప్పుడు కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుంది. ఇలా చేస్తే పెంకు సులువుగా రావడమే కాదు గుడ్లలో అవసరమైన పోషకాలు చెక్కుచెదరకుండా ఉంటాయి. దీనికి అద్భుతమైన రుచి ఉంటుంది.గుడ్లు ఉడకబెట్టేటప్పుడు వాటికి సరిపడా పెద్ద సైజు గిన్నెను తీసుకోవాలి. గిన్నెలో గుడ్లు మొత్తం మునిగేవిధంగా నీరు పోయాలి. ఇలా చేయడం వల్ల గుడ్లు ఒకదానికొకటి తగలకుండా ఉంటాయి. దాంతో పగలకుండా ఉంటాయి. మీరు గుడ్లు ఉడకబెడుతున్న గిన్నెలోని నీటిలో ఒక టీస్పూన్ ఉప్పు వేయాలి. ఇలా చేస్తే గుడ్లు పగలకుండా ఉంటాయి. ఇలా ఉప్పు నీటిలో గుడ్లను ఉడకబెట్టడం వల్ల వాటి పెంకు తీయటం సులభంగా ఉంటుంది. అలాగే, చాలా మంది కోడిగుడ్లను ఫ్రిజ్‌లో నిల్వ చేస్తుంటారు. నేరుగా వంటకు ఉపయోగిస్తారు. అలా ఎప్పుడు చేయకూడదు. మొదటగా వాటిని గది ఉష్ణోగ్రతకు తీసుకురావాలి. ఆ తర్వాత వాటిని ఉడకబెట్టాలి. మీరు చల్లటి గుడ్లను నేరుగా వేడి నీటిలో ఉడకబెట్టినట్లయితే అవి పగిలిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గిన్నెలో నీరు మరుగుతుండగా గుడ్లు ఎప్పుడు అందులో వేయకూడదు. అలావేస్తే గుడ్డు నీటిలోనే పగిలిపోతాయి. ఒక గిన్నెలో 3–4 గుడ్ల కంటే ఎక్కువ ఉడకబెట్టకూడదు. ఇలా కూడా అవి పగిలిపోయే అవకాశం ఉంటుంది. ఇకపోతే, గుడ్లు ఉడకబెట్టేటప్పుడు ఎక్కువ మంట మీద ఉడికించొద్దు. మీడియం వేడి మీద మరిగించాలి. మీరు ఇలా చేస్తే, అది పగలకుండా ఉంటుంది. సుమారు 15 నిమిషాలు ఉడికిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయాలి. ఇప్పుడు గుడ్లను వేడి నీటిలో నుంచి తీసి చల్లటి నీటిలో వేయాలి. సుమారు 10 నిమిషాల తరువాత వాటి పెంకులు తీయాలి. గుడ్డు పగలకుండా ఈజీగా వచ్చేస్తుంది.

## అరటి పండు తిన్నాక తొక్క పడేస్తున్నారా?



తొలిఅడుగు, అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు. చాలా మంది అరటిపండ్లతో వివిధ రకాల రుచికరమైన డిజర్ట్స్ కూడా చేస్తారు. కానీ అరటిపండ్లు మాత్రమే కాదు, అరటి తొక్కలు కూడా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా? అవును, అరటిపండు తిని తొక్క పడేసే ముందు, మీరీ విషయం తప్పక తెలసుకోవాలి. దాదాపు అందరూ అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు. చాలా మంది అరటిపండ్లతో వివిధ రకాల రుచికరమైన డిజర్ట్స్ కూడా చేస్తారు. కానీ అరటిపండ్లు మాత్రమే కాదు, అరటి తొక్కలు కూడా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా? అవును, అరటిపండు తిని తొక్క పడేసే ముందు, మీరీ విషయం తప్పక తెలసుకోవాలి. అరటిపండ్ల తొక్కల వల్ల కలిగే వివిధ ఉపయోగాలు మీ రోజువారీ జీవితంలో బోలెడంత డబ్బును కూడా ఆదా చేస్తుంది. నిజానికి, అరటిపండ్లు మాత్రమే కాదు.. అరటి తొక్కలు కూడా మన చర్మానికి చాలా మేలు చేస్తాయి. డ్రై చర్మ సమస్యలతో బాధపడేవారు రాత్రి పడుకునే ముందు అరటి తొక్కలను ముఖంపై రుద్దడం ప్రయోజనకరంంగా ఉంటుంది. ఇలా ఏడు రోజులు చేస్తే, చర్మం కాంతివంతంగా మారడం పక్కా. ఇక పగిలిన పెదవులతో బాధపడేవారు రాత్రి పడుకునే ముందు అరటిపండు తొక్కను పెదవులపై రుద్దాలి. దీనివల్ల పెదవులు మెరుస్తూ అందంగా మారుతాయి. ఇక సమస్య కూడా పరిష్కారమవుతుంది. బాల్కనీలో ఉంచిన మొక్కల ఆకులు తరచుగా మురికిగా మారుతుంటాయి. కానీ ఆకులను ఎక్కువ నీటితో శుభ్రం చేయడం వల్ల మొక్కకు హాని కలుగుతుంది. కాబట్టి మొక్క ఆకులను శుభ్రం చేయడానికి అరటి తొక్కలను ఉపయోగించవచ్చు. దంతాలు రోజురోజుకూ పసుపు రంగులోకి మారుతున్నాయా? అయితే దంతాలను తెల్లగా ఉంచుకోవడానికి అరటి తొక్కకు మించిన ప్రత్యామ్నాయం మరొకరటి లేదంటే అతిశయోక్తి కాదు. మీ దంతాలను శుభ్రం చేసుకోవడానికి టూత్‌పేస్ట్ కంటే అరటి తొక్క చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది. రాత్రి పడుకునే ముందు అరటి తొక్కతో పళ్ళు తోముకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల దంతాలు తెల్లగా మారడం కేవలం వారం రోజుల్లోనే గమనిస్తారు.

# కేక పెట్టించిన కావ్య కళ్యాణ్ రామ్



తొలిఅడుగు, తెలుగులో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు తమ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పదుల సంఖ్యలో చైల్డ్ ఆర్టిస్ట్ లుగా చేసి ఇప్పుడు హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు ఆమె కావ్య కళ్యాణ్ రామ్. ఈ చిన్నది చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. గంగోత్రి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది కావ్య కళ్యాణ్ రామ్. తొలి సినిమాతోనే హీరోయిన్ గా ఆకట్టుకుంది. తన నటనతో మెప్పించింది ఈ చిన్నది. ఆతర్వాత వేణు దర్శకత్వంలో బలగం సినిమాలో నటించింది. బలగం సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆతర్వాత ఆమె హీరోయిన్ గా చేసిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. శ్రీ సింహ హీరోగా నటించిన ఈ సినిమా తర్వాత కావ్య సినిమాలకు గ్యాప్ తీసుకుంది. సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. 2023లో వచ్చిన ఉస్తాద్ సినిమా తర్వాత కావ్య కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం తన అందాలతో ప్రేక్షకులను కవ్విస్తుంది కావ్య. చాలా కాలంగా కావ్య సినిమాలకు దూరంగా ఉంటుంది. రీసెంట్ డేస్ లో కావ్య షేర్ చేస్తున్న ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ చిన్నది తన గ్లామర్ ఫొటోలతో కవ్విస్తుంది. ఈ ముద్దుగుమ్మ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందమైన భామకు సినిమా ఆఫర్స్ ఎందుకు రావడం లేదు అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# నిజమైన సక్సెస్ అంటే అదే..



తొలిఅడుగు, టాలీవుడ్ అగ్ర నటి సమంత సక్సెస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తానకి విజయాలంటే కేవలం సినిమాల విజయాలు, స్టార్‌డమ్ అని భావించేదాన్నని అయితే ఇప్పుడు తన దృష్టిలో స్వేచ్ఛ అనేదే అసలైన సక్సెస్ ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. విజయానికి నిర్వచనం ఏమిటని అడిగితే నేను వెంటనే స్వేచ్ఛ అని చెబుతాను. నిరంతరం అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, దేనికీ బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో నిజమైన స్వేచ్ఛ. అదే అసలైన విజయం అని సమంత వివరించారు. ప్రస్తుతం తాను చేస్తున్న పనులు తనకు ఎంతో ఉత్సాహాన్నిస్తున్నాయని, వాటిని పూర్తి చేయడం కోసం ప్రతిరోజూ ఎంతో ఆనందంగా నిద్రలేస్తున్నానని ఆమె తెలిపారు. బహుశా నా చుట్టూ ఉన్నవారు గతంతో పోలిస్తే నేను ఇప్పుడు విజయం సాధించలేదని అనుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత దృష్టిలో నేను గతం కంటే ప్రస్తుతం ఎక్కువ సక్సెస్‌గా ఉన్నాను అని సమంత తెలిపారు. ప్రస్తుతం రక్త బ్రహ్మాండ్ అనే సినిమాలో నటిస్తున్న సమంత ఇటీవల 'శుభం' అనే చిత్రంతో నిర్మాతగా కూడా మారిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అతిథి పాత్రలో మెరిసిన సమంత, ఇప్పుడు 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వరుస చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తానని ఆమె అభిమానులకు హామీ ఇచ్చారు.

# చినుకు కురిసింది సిరిమువ్వగా..



తొలిఅడుగు, నరేష్ ఆగస్త్య, రబియా ఖాతూన్ జంటగా నటిస్తున్న చిత్రం 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'. విపిన్ దర్శకుడు. ఉమాదేవి కోట నిర్మాత. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సినిమాలోని 'సౌండ్ ఆఫ్ లవ్' అనే తొలి గీతాన్ని విడుదల చేశారు. జస్టిన్ ప్రభాకరన్ స్వరపరచిన ఈ పాటను రెహమాన్ రచించారు. సహజసిద్ధమైన శబ్దాలతో ఈ పాటను కంపోజ్ చేసిన విధానం ఆకట్టుకునేలా ఉంది. 'ఒక మెరుపు మెరిసిందిపుడే చిరునవ్వుగా, ఒక చినుకు కురిసిందిపుడే సిరిమువ్వగా..' అంటూ చక్కటి భావాలతో సాగిందీ గీతం. కవితాత్మకంగా సాగే ప్రేమకథా చిత్రమిదని, కథానుగుణంగా సంగీతానికి ప్రాధాన్యత ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. రాధికా శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను, విద్యుల్లేఖ సుమన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జస్టిన్ ప్రభాకరన్, రచన-దర్శకత్వం: విపిన్.

# మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్..




తొలిఅడుగు, టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.

# థగ్ లైఫ్ డిజాస్టర్ టాక్..



తొలిఅడుగు, ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం జూన్ 5న విడుదలై బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ అయింది. భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఏ మాత్రం అలరించలేకపోయింది. మరోవైపు ఈ మూవీ కర్ణాటకలో విడుదల కాకపోయే సరికి భారీ నష్టాలు చవి చూసింది. 'థగ్ లైఫ్' సినిమా గురించి అది విడుదలైన రెండు మూడు రోజులకే జనాలు మాట్లాడుకోవడం మానేశారు. కమల్ గత చిత్రం భారతీయుడు 2 భారీ డిజాస్టర్ అయింది అనుకుంటే దానికన్నా పెద్ద డిజాస్టర్‌గా థగ్ లైఫ్ నిలిచింది. ఈ చిత్రంలో సింబు, జోజు జార్జ్, త్రిష, అభిరామి, నాజర్ వంటి అగ్ర నటులు నటించారు. మణిరత్నం దర్శకత్వం వహించిన థగ్ లైఫ్ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించారు. అయితే 'నాయకుడు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్లో వచ్చిన ఈ చిత్రం సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తుందని అందరు అనుకున్నారు. కాని ఏ మాత్రం అలరించలేకపోయింది. విడుదలైనప్పటి నుంచి నెగిటివ్ టాక్ రావడంతో 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. వారం రోజుల్లో కూడా 100 కోట్ల మార్క్ దాటలేకపోవడంతో ఈ చిత్రం డిస్ట్రిబ్యూటర్లకు కూడా నష్టాలను మిగిల్చింది. ఇక ఈ మూవీకి సంబంధించి 130 కోట్లకు ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసింది. అయితే, ఇప్పుడు చిత్రం ఫ్లాప్ కావడంతో ఆ మొత్తం ఇవ్వలేమని నెట్‌ఫ్లిక్స్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. 30 కోట్లు తగ్గిస్తేనే విడుదల చేస్తామని నెట్‌ఫ్లిక్స్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇక ఇదిలా ఉంటే థగ్ లైఫ్ సినిమా విడుదలకు ముందు కన్నడ భాష గురించి కమల్ చేసిన కామెంట్స్ కన్నడిగులకు కోపం తెప్పించిన విషయం తెలిసిందే. తమిళం నుంచే కన్నడ భాష పుట్టిందని కమల్ చెప్పడంతో కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. దీంతో కర్ణాటకలో ఈ సినిమా విడుదలను సైతం బ్యాన్ చేశారు. ఒకవేళ కర్ణాటకలో ఎక్కడైనా థగ్ లైఫ్ సినిమాను రిలీజ్ చేస్తే థియేటర్లు తగలబెట్టేస్తామని వార్నింగ్ సైతం ఇచ్చాయి పలు సంస్థలు. థగ్ లైఫ్‌పై నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ జూన్ 17కి వాయిదా వేసింది

# 40 ఏళ్ల వయసులో ఇదెక్కడి మ్యాజిక్ మావా..

తొలిఅడుగు, మేజర్ లీగ్ క్రికెట్ 2025లో టెక్సాస్ సూపర్ కింగ్స్, ఎంఐ న్యూయార్క్ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్ పట్టిన ఒక అద్భుతమైన క్యాచ్, మ్యాచ్ గమనాన్ని పూర్తిగా మార్చేసింది. ఈ క్యాచ్‌తో మైఖేల్ బ్రాస్‌వెల్ ఔట్ అవ్వగా, టెక్సాస్ కేవలం 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఎంఐ న్యూయార్క్ 186 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆ జట్టు టాప్ ఆర్డర్ త్వరగానే కుప్పకూలి 24 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. అయితే, మోనంక్ పటేల్ (62 పరుగులు), మైఖేల్ బ్రాస్‌వెల్ (38 పరుగులు) నాలుగో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును తిరిగి పోటీలోకి తెచ్చారు. బ్రాస్‌వెల్ 21 బంతుల్లో 38 పరుగులు చేసి ప్రమాదకరంగా మారాడు. ఈ దశలో ఆట ఎంఐ న్యూయార్క్ వైపు మొగ్గు చూపుతున్నట్లు అనిపించింది. ఎంఐ న్యూయార్క్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో, ఆడమ్ మిల్న్ బౌలింగ్‌లో బ్రాస్‌వెల్ ఆఫ్ సైడ్ మీదుగా గాల్లోకి షాట్ కొట్టాడు. అది బౌండరీ లైన్‌కు వెళ్తున్నట్లు అనిపించింది. కానీ, మిడ్-ఆఫ్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫాఫ్ డు ప్లెసిస్, తన 40వ ఏట కూడా అద్భుతమైన చురుకుదనాన్ని ప్రదర్శిస్తూ, కుడివైపు పూర్తి స్థాయిలో దూకి, ఒక చేత్తో ఆ బంతిని అందుకున్నాడు. ఈ క్యాచ్ కేవలం కొన్ని అంగుళాల దూరంలో నేలను తాకే లోపే అతని చేతిలోకి వచ్చింది. డు ప్లెసిస్ పట్టిన ఈ అద్భుతమైన క్యాచ్‌తో బ్రాస్‌వెల్ ఔట్ అవ్వడం ఎంఐ న్యూయార్క్‌కు పెద్ద దెబ్బ. ఈ వికెట్ పడటంతో వారి భాగస్వామ్యం బద్దలైంది. దీంతో ఆ జట్టు దూకుడు ఆగిపోయింది. ఈ క్యాచ్ బ్యాటింగ్ జట్టులో ఉత్సాహాన్ని పూర్తిగా మార్చేసింది. బ్రాస్‌వెల్ ఔటైన తర్వాత, ఎంఐ న్యూయార్క్ వేగంగా వికెట్లను కోల్పోయింది. చివరకు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 182 పరుగులు మాత్రమే చేసి, 3 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.



# లార్డ్స్‌లో అద్భుత ఘట్టం..




తొలిఅడుగు, ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో దక్షిణాఫ్రికా విజయగర్జన చేసింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియాపై అద్భుత విజయంతో తొలిసారి ఐసీసీ ట్రోఫీలో ఛాంపియన్‌గా అవతరించింది. తెంబ బవుమా సారథ్యంలోని సఫారీ జట్టు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. తమ 27 ఏళ్ల కలకు రూపమిచ్చింది. డబ్ల్యూటీసీ మూడో సీజన్‌లో సూపర్ విక్టరీతో చరిత్ర సృష్టించింది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది ప్రొటిస్ టీమ్. అంతే.. లారడ్స్‌లో అద్భుత ఘట్టం అవిష్కృతమైంది. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు చెమర్చిన కళ్లతో, ఉప్పొంగిన హృదయాలతో మేము సాధించాం అని సంబురాలు చేసుకున్నారు. జూన్ 14.. దక్షిణాఫ్రికాక్రికెట్‌లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. ఇక్కడ ఇప్పటివరకూ రెండు పర్యాయాలు మాత్రమే సాధ్యమైన 280 ప్లస్ లక్ష్య ఛేదన రికార్డును సఫారీ జట్టు బ్రేక్ చేసింది. తమ ఆటకు తిరుగులేని చాటుతూ కంగారూలు నిర్దేశించిన భారీ టార్గెట్‌ను ఉఫ్‌మని ఊది పడేసింది. తొలి రెండు రోజులు కమిన్స్ సేన పట్టుబిగించినా.. సంకల్పం సడలించని సఫారీలు మూడో రోజు నుంచి మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తీసుకున్నారు.

# తొలి సెషన్‌లోనే సఫారీలకు షాక్.. బిగ్ వికెట్ తీసిన కమిన్స్..!







తొలిఅడుగు, లార్డ్స్ మైదానంలో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో విజయం దిశగా సాగుతున్న దక్షిణాఫ్రికాకు షాక్. నాలుగో రోజు తొలి సెషన్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వికెట్ సాధించాడు. నిన్నటి నుంచి క్రీజులో పాతుకుపోయిన తెంబ బవుమా(66)ను ఔట్ చేసి కంగరూలకు ఊరటనిచ్చాడు. బవుమా డిఫెన్స్ చేద్దామనుకున్న బంతి బంతి ఎడ్జ్ తీసుకోగా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ ఒడుపుగా అందుకున్నాడు. దాంతో, మూడో వికెట్147 పరుగుల భాగస్వామానికి తెరపడింది. ప్రస్తుతం సెంచరీ హీరో మర్క్రమ్(106 నాటౌట్)కు జతగా ట్రిస్టన్ స్టబ్స్ క్రీజులో ఉన్నాడు. ఇంకా దక్షిణాఫ్రికా చరిత్రాత్మక విజయానికి 64 పరుగులు అవసరం.

# లార్డ్స్‌లో రికార్డు భాగస్వామ్యం.. నాలుగో స్థానంలో భారత దిగ్గజాలు..!



తొలిఅడుగు, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కొత్త విజేతను చూడబోతున్నాం. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు షాకిస్తూ మూడో సీజన్‌లో దక్షిణాఫ్రికా విజయం దిశగా సాగుతోంది. మూడో రోజు బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్ మీద సఫారీ బ్యాటర్లు ఓపికగా ఆడి జట్టను పటిష్ట స్థితిలో నిలిపారు. ఓపెనర్‌గా వచ్చిన ఎడెన్ మర్క్రమ్(106 నాటౌట్) సూపర్ సెంచరీతో కదం తొక్కగా.. మరో ఎండ్‌లో తెంబ బవుమా(66) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. ఆసీస్ బౌలర్లకు పరీక్ష పెట్టిన ఈ జోడీ మూడో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నెలకొల్పింది. లార్డ్స్ మైదానంలో నాలుగో ఇన్నింగ్స్‌లో మూడో అత్యధిక స్కోర్‌తో చరిత్ర సృష్టించారు మర్క్రమ్, బవుమా. 147 రన్స్ జోడించిన ఈ ద్వయం భారత దిగ్గజాలు వీవీఎస్ లక్ష్మణ్, అజిత్ అగార్కర్‌ల పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. 2002లో అగార్కర్, లక్ష్మణ్‌లు నాలుగో ఇన్నింగ్స్‌లో 126 పరుగులు చేశారు.

# ప్రణతికి కాంస్యం ఏషియన్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్



తొలిఅడుగు, న్యూఢిల్లీ: దక్షిణకొరియా వేదికగా జరుగుతున్న ఏషియన్ అర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో భారత యువ జిమ్నాస్ట్ ప్రణతి నాయక్ కాంస్య పతకంతో మెరిసింది. శనివారం జరిగిన మహిళల వాల్ట్ ఫైనల్లో ప్రణతి 13.466 స్కోరుతో మూడో స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో యిహాన్ జాంగ్ (13.650, చైనా), తీ క్విన్హ్ న్యుజెన్ (13.583, థాయ్‌లాండ్) వరుసగా స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. భారత్‌కే చెందిన ప్రొతిస్థా సమంత(13.016) నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. టోర్నీలో అద్భుత ప్రదర్శనతో ఏషియన్ టోర్నీలో మూడో పతకం సొంతం చేసుకున్న ప్రణతి..వెటరన్ జిమ్నాస్ట్ దీపాకర్మాకర్(2)ను అధిగమించింది.